

ఎర్ర సైన్యం..!
విజయవాడలో జరిగిన ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు హాజరైన నెల్లూరు జిల్లా సిపిఎం నాయకులు

మామిడి ముందే పూసింది..!

అల్పపీడన వర్షాలతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-కందుకూరు

వాతావరణ పరిస్థితుల అనుకూలతవల్ల మామిడి తోటల్లో ముందుగానే పూతల వస్తున్నాయి. కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లోని అక్కడక్కడ మామిడి తోటల్లో వారం రోజులుగా పూతల కనిపిస్తున్నాయి. మామిడి తోటలో రెండు రకాల తోటలు ఉన్నాయి. పునాస మామిడి తోటలు ఓ రకం. సాంప్రదాయక మామిడి తోటలు మరో రకం. పునాస మామిడికాయలను పచ్చళ్లకు వినియోగిస్తారు. ఈ రకం తోటలు ఏప్రిల్ నుంచి దశల దశలుగా పూతలకు వస్తాయి. జూలై నుంచి జనవరి వరకు పంట దిగుబడిని ఇస్తాయి. ఉద్యానవన శాఖ కందుకూరు సబ్ డివిజన్లో ఈ రకం తోటలు 20 శాతం లోపే. ఇక సాంప్రదాయక మామిడి తోటల్లో బంగినపల్లి, బెంగుళూరు, సువర్ణరేక, తియమామిడి, ఇమామ్ పసంద్, చెరుకు రసం, పెద్ద రసం, చిన్న రసం వంటి మామిడి చెట్లు ఉంటాయి. ఈ తోటలు సాధారణంగా డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య పూతకు వస్తాయి. ఏప్రిల్ నుంచి జూలై వరకు పంట దిగుబడిని ఇస్తాయి. ఈ రకం తోటలు కందుకూరు సబ్ డివిజన్ లో 80 శాతం వరకు ఉన్నాయి. వాతావరణ పరిస్థితుల అనుకూలించిన సమయాల్లో సాంప్రదాయక మామిడి తోటలో నవంబర్ నెలలోనూ పూతలకు వస్తాయి. ఇప్పుడు అలాంటి వాతావరణం అనుకూలత ఏర్పడడం వల్ల కొన్ని సాంప్రదాయ మామిడి తోటల్లో పూతల కనిపిస్తున్నాయి. కందుకూరు మండలంలోని పలుకూరు, గుడ్లూరు మండలంలోని పాజేర్ల, పొట్లూరు, మోచర్ల తెట్టు వంటి గ్రామాల్లోనూ ఉలవపాడు మండలంలోని మన్నేటికోట, ఉలవపాడు, చాకిచర్ల, భీమవరం, బద్దిపూడి వంటి గ్రామాల్లోనూ కొన్ని తోటల్లో మామిడి పూతలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకించి గత సీజన్లో పెద్దగా దిగుబడి రాని మామిడి చెట్లలోనే ఈ పూతలు వస్తున్నాయి. బంగినపల్లి మామిడి చెట్లలో ఈ పూతలు కనిపించటం లేదు. తియ మామిడి, బెంగుళూర, చెరుకు రసం, పెద్ద రసం, చిన్న రసం, సువరేణక వంటి రకాల మామిడి చెట్లలోనే ఈ పూతలు కనిపిస్తున్నాయి. అయితే సబ్ డివిజన్లోని సాంప్రదాయక మామిడితోటల్లో 70 శాతం చెట్లు బంగినపల్లి రకానివే. ఇప్పుడు వచ్చిన పూతలు నికరంగా నిలిచి కాపు కాసే అవకాశాలు తక్కువే.

పూతతో వున్న మామిడి చెట్టు

ఈ నెలలో అల్పపీడన వర్షాలు ఉండే అవకాశం ఉండటం వల్ల మామిడి పూతలు దెబ్బ తినవచ్చు. పది రోజుల కిందట కురిసిన వర్షాల వల్ల ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లోని అనేక పునాస మామిడి తోటల్లోనూ పూతలు దెబ్బతిన్నాయి.

'ఎన్ఆర్సి' భవన నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - నెల్లూరు : పోషకాహారం లోపం గల చిన్నారుల సంరక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న న్యూట్రిషనల్ రిహాబిలిటేషన్ సెంటర్ భవన నిర్మాణాన్ని అన్ని మౌలిక వసతులతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో కంటి విభాగం భవనాన్ని ఆధునీకికరించి ఎన్ ఆర్ సి భవనంగా వినియోగంలోకి తీసుకొస్తున్న నేపథ్యంలో, నిర్మాణ పనులను వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, ఇన్ఛార్జి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ నాయుడు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ సుధాకర్, డిఈ సాంబశివరావు, నోడల్ ఆఫీసర్ శివ రాముడు, హెచ్ ఓ డి సర్దార్ సుల్తానా, డాక్టర్ బాషా ఉన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఎంవి రమణయ్య

కటికాల లక్ష్మీకాంతమ్మకు నివాళి

ప్రజాశక్తి నెల్లూరు :మనుబోలు మండలం, మడమనూరు గ్రామంలో బుధవారం నేత్రదానం, దేహదానం చేసిన కీర్తిశేషులు కటికాల లక్ష్మీకాంతమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు డాక్టర్ రామచంద్రా రెడ్డి ప్రజా వైద్యశాల డాక్టర్ ఎంవి రమణయ్య అధ్యక్షత వహించారు. ఎసి సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీ హెచ్ ఓ డి ప్రొఫెసర్ డాక్టర్ గీతా దేవి, నెల్లూరు జి జి హెచ్ ప్రొఫెసర్ డాక్టర్ కాలేషా, సింహపురి దేహదాతల సంస్థ కన్వీనర్ టి సుకుమార్ రెడ్డి, బి పాజిటివ్ సుబ్బారావు, డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ట్రెజరర్ ఎస్ భోగేశ్వర రావు, ఆల్ ఇండియా చేనేత నాయకులు పివి శేషయ్య, మాధవయ్య పాల్గొని మాట్లాడారు. దేహదానం, కంటి దానం, రక్తదానం కార్యక్రమాలు చేయపట్టడం అభినం దనీయమని కొనియాడారు.

పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ : కలెక్టర్

ప్రజాశక్తి - నెల్లూరు

జిల్లాలో సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియ అత్యంత పార దర్శకతతో కొనసా గుతుందని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ను డిసెంబర్, 26వ తేదీ నాటికి పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారా యణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ హరి నారాయణన్ సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ డిశంబరు 9 వరకు స్వీకరించిన అభ్యంతరాలను డిసెంబర్ 26వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కషిచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, వైఎస్ఆర్సిపి ప్రతినిధులు వెంకట శేషయ్య, టిడిపి ప్రతినిధులు భువనేశ్వర ప్రసాద్, బిజెపి ప్రతి నిధులు శ్రీనివాస్, బి..ఎస్.పి ప్రతినిధులు శ్రీరామ్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

బిసి సదస్సును జయప్రదం చేయాలి

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. శంకరరావు

ప్రజాశక్తి - కందుకూరు : కుల, జన గణన, ఎబిసిడి వర్గీకరణతోనే బిసిలకు న్యాయం చేకూరుతుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక పామూరు రోడ్డులోని ఆదిత్య కాన్ఫరెన్స్ హాలులో బిసి నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బిసిలకు న్యాయం చేయకుండా కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వారిని వాడుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బిసిలకు సామాజిక పరంగా అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. కులగణన బాధ్యత కేంద్రం పరిధిలో ఉన్నప్పటికీ బీసీ గణన పై తప్పుడు నివేదికలు పంపారని కేంద్ర తీరుపై సంఘం నాయకులు ధ్వజమెత్తారు. ఫలితంగా 34 శాతం ఉన్న రిజర్వేషన్ 22 శాతానికి తగ్గి బీసీలు అనేక పదవులు కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జనాభాకు అనుగుణంగా రాజకీయ పార్టీలు బిసిలకు టిక్కెట్లు కేటాయించాలని శంకర రావు సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నెల 27న బిసి సదస్సును జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఈనెల 27న జరిగే బిసి సదస్సు పోస్టర్లను సంఘం నాయకులు ఆవిష్కరించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సోమరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల సంఘం అధ్యక్షులు పలమాల శ్రీహరి, బలగాని ఆంజనేయులు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, సమన్వ యకర్త గోనుగుంట బ్రహ్మానంద శర్మ, వేణుగోపాల్ మైనార్టీ నాయకులు షేక్ రఫీ, బిసి సంఘం మహిళా నాయకులు బండారు మాధవి, కొమారి విజయమ్మ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రహదారి ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు మండలం చిన్నలాటరఫీ గ్రామం నుంచి లింగసముద్రం మండలం చిన్నపవని వరకూ గ్రామస్తులు నిర్మించిన గ్రెవెల్ నూతన రహదారిని ఎంఎల్ఎ మానుగుంట మహేందర్ రెడ్డి బుధవారం ప్రారంభిం చారు. కూరపాటి అంజిరెడ్డి సూరె మాల కొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ఆధ్వర్యంలో సుమారు రూ. 15 లక్షల వ్యయంతో 4.3 కిలోమీటర్ల రహదారి నిర్మించగా ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు సహకారంతో చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మాట్లాడి గ్రావెల్ రహదారి నిర్మించడం సంతోషంగా ఉందని మహేందర్ రెడ్డి తెలిపారు. కూరపాటి అంజిరెడ్డి, సూరె మాలకొండ రెడ్డి చారిటబుల్ ట్రస్టు నిర్వాకుల ఆధ్వర్యంలో గ్రామ అభివద్ధి కోసం ఆర్థిక సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఎంఎల్ఎ పేర్కొన్నారు. కూరపాటి ఉమాపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ మొగిలి శివ పార్వతి, వైసీపీ మండల కన్వీనర్ కాపులూరు కష్ణ యాదవ్, చెన్నుపాటి ప్రసాదు, మధు రెడ్డి ,చల్లా విగ్నేష్, కష్ణారెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మణ రాజు ఉన్నారు.

రహదారిని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి- ఉలవపాడు :మండలంలోని భీమవరం సచివాలయంలో బుధవారం "మా నమ్మకం నువ్వే జగనన్న" "ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే" కార్యక్రమం నిర్వహించారు. మొదట వైఎస్ఆర్ విగ్రహానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఇటీవల మతి చెందిన భీమవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చీమకుర్తి వెంకటేశ్వర్రెడ్డి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వైసిపి జెండా ఆవిష్కరణ సచివాలయం కార్యాలయం వద్ద జగనన్న ద్వారా లబ్ధి పొందిన వారి జాబితా సంక్షేమ పథకాల కీబోర్డ్ ను ప్రారంభోత్సవం చేశారు. ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ, వైస్ ఎంపీపీ రమణయ్య, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాలసింగారెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ ఎలిజర్ల ధనకోటి, సర్పంచి మేడిద రాజమ్మ, వైసిపి నాయకులు చీమకుర్తి కష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్బాషా ఉన్నారు.

కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కషి విజ్ఞాన కేంద్రంలో కెవికె అధిపతి డాక్టర్ జి.ప్రసాద్ బాబు సమక్షంలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కింద ఎస్షి రైతు మహిళలకు భారత ఉద్యాన పరిశోధన స్థానం బెంగుళూరు నుంచి అధిక దిగుబడినిచ్చే 8 రకాల కూగాయలు ఉండే విత్తన కిట్లను బుధవారం అందించి వాటి యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. టమాటో, మిరప, అలసంద, పాలకూర, తోటకూర, బీన్స్, వంగ, ఫ్రెంచ్ బీన్స్ వంటి కూరగాయల విత్తనాలు అందించి వీటిని పెరటిలో పెంచుకొని వారి కుటుంబ అవసరాలు తీర్చుకుంటూ, మిగిలిన వాటిని ఇతరులకు అమ్ముకొని తద్వారా ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, పోషణ పరంగా స్వయం సమృద్ధి సాధించుకోవాలని సూచించారు. జిల్లా ప్రకతి వ్యవసాయం అధికారిని సుభాషిణి మాట్లుడుతూ మహిళలు కూరగాయల విత్తనాలను ప్రకతి వ్యవసాయంలో పండించే విధానాలను తెలిపారు. అభ్యుదయ రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. రైతులతో శాస్త్రవేత్తల ముఖా ముఖి నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పోగాకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ అనురాధ, డాక్టర్ గంగాధర్, కెవికె సిబ్బంది దీప్తి, ఆశ్విని, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-కందుకూరు : 56వ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా కందుకూరు గ్రంధాల యంలో బుధవారం పుస్తకం ప్రదర్శన ఏర్పాటు చేశారు. జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు పుస్తక ప్రదర్శనలో పాల్గొన్నారు. పుస్తకం పఠనం చేశారు. రిటైర్ బ్యాంకు ఉద్యోగి ఎన్ ఏసుదాసు విద్యార్థులకు డ్రగ్స్పై అవగాహన విషయాలను వివరించారు. గ్రంధపాలకురాలు నాగరజనీ పాల్గొన్నారు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణంలోని 13వ వార్డు బండపాలెం, ఆనందపురం రోడ్డు ప్రాంతంలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను నియోజకవర్గ ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ. 1500 జమ చేస్తారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు యల్లంటి మాల్యాద్రి, స్థానిక నాయకులు, కనకరాజు, కోదండరామయ్య, మాల్యాద్రి, రమణయ్య, అంజయ్య, హరి, సైమన్, భూసి రాజ,జక్కుల రవి,ప్రసాద్,వెంకటరావు, దార్ల శ్రీను, గెంటినపల్లి బలరాం, గౌస్ బాషా, లక్ష్మయ్య, చరణ్, సాయి, వరప్రసాద్, లోకేష్, విశాక్, పెద్దకత్తుల రవి, కిషోర్, బాబి,అభి, గోపి, భాబ్జి, మాధవ, గుమ్మడి మాల్యాద్రి, చెంచు కష్ణ, మాచర్ల, కొటపురి శ్రీను చేమిడిగుంట రాజశేఖర్ ఉన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కిందని సర్పంచి సతీష్ ఎంపిటిసి యానాది పేర్కొన్నారు. బుధవారం ఇక్కడి సచివాలయంలో సర్పంచ్ ఇరపని సతీష్ అధ్యక్షుడు జరిగిన ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ఏరా స్వామిమాట్లాడారు. అనుముల వెంకటేశ్వర్లు ఎంపీటీసీ సౌడబోయిన యానాది కామినేని నరసింహం ఇరపనంజియ జడ్పిటిసి ఇంటూరి భారతి ఇంటూరి బాబు ఎంపీపీ పొనుగూటి మౌనిక దేగ బుజ్జి ఉన్నారు.

పెయింటర్ల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు

ప్రభుత్వ పథకాలు కార్మికులకు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని కందుకూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత పేర్కొన్నారు. ఎఐటియుసి అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో బుధవారం సీనియర్ పెయింటర్స్కు అభినందన సభ జరిగింది. ఈ అభినంద సభకు స్కందపురి పెయింట్ వర్కర్స్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏ ఎల్ ఓ సుజాత మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని తెలిపారు. కార్మికులు ఏ సమస్య ఉన్న కార్మిక శాఖ కార్యాలయానికి నేరుగా రావచ్చన్నారు. యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న కార్మికులు ఎఐటీయూసీ నాయకత్వాన యూనియన్ ఏర్పాటు చేసుకొని సమైక్యంగా సమస్యలు పరిష్కరిం చుకుం టామన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడారు. అనంతరం సీనియర్ పెయింట్ వర్కర్లను సన్మానించారు. ఎఐటియుసి నియోజ కవర్గ గౌరవాధ్యక్షులు పి. బాలకోటయ్య, కార్యదర్శి వై. ఆనందమోహన్, స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శ్రీను, జొన్నాదుల మోహన్ రావు ఉన్నారు.

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం పొగాకు బోర్డు వారు స్వచ్ఛ పక్వాడ కార్య క్రమంలో భాగంగా ఈ నెల 1 నుంచి 15 వరకు వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా పొగాకు బోర్డు రెండో వేలం కేంద్రం వేలం నిర్వహణ అధికారి కె. రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పొగాకు రైతులకు వలేటి వారిపాలెంలో స్వచ్ఛ పక్వాడ్ గురించి అవగాహన బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న పరిశు భ్రమైన , అభివద్ధి చెందిన భారతావని కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన పూని వారంలో కనీసం రెండు గంటలు స్వచ్ఛ భారత్ కోసం పనిచేయాలన్నారు. వివిధ గ్రామాల రైతులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అంగన్వాడీ కేంద్రాలలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - నెల్లూరు

గ్రామాల్లో బడి బయట డ్రాప్స్ అవుట్గా మిగిలి ఉన్న పిల్లలందరూ నూరు శాతం పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు, గ్రామ సంక్షేమ కార్యదర్శు లు ప్రత్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణ అన్నారు. బుధవారం ఆయన వెంకటాచలం మండలం చెముడుగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ , కుంకుమపూడి అంగన్వాడీ కేంద్రం కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కషి చేయాల న్నారు. చెముడు గుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లలు ఎక్కువ మంది చేరే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ అరుణమ్మకు సూచిం చారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసి, ఉషారాణి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, ఎండిఓ ముజీబున్నీ సా తాసిల్దార్, ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో బరువు తక్కువగా ,ఎదుగు దలలేని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హరి నారాయణన్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. కుంకుమపుడి చెముడుగుంట అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు

ఐటిడిఎ ఆధ్వర్యంలో జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనట్లు పీవో డాక్టర్ మందా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు 11 రోజులపాటు జన్ జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఐటీడీఏ విద్యాసంస్థల పరిధిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా బుధవారం నగరంలోని గిరిజన సంక్షేమ బాలికల కళాశాల వసతి గహ విద్యార్థులతో ఐటిడిఎ కార్యాలయం నుంచి కొండాయపాలెం గేట్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఐటీడీఏ విద్యాసంస్థలు, ఆశ్రమ పాఠశాలల్లో జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ ర్యాలీలో ఐటిడిఏ అధికారులు జ్యోత్స్న, శ్రీనివాసులు, పరిమళ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం వీరేపల్లికి చెందిన పలు కుటుంబాల వారు బుధవారం వైసిపికి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరారు. వీరేపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు లక్కంరాజు సుధాకర్ వర్మ ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు. టిడిపి ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వారిని సాదరంగా ఆహ్వానించారు. గొల్లపూడి సత్యం, కుమ్మరి వేంకటేశ్వర్లు, దోనేపూడి నరసింహం, మర్లపాటి మైకెల్,కుమ్మరి రవి, ఎండ్లూరి నతానియేలు తదితరులు పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం శాయశక్తులా కషి చేస్తామని లక్కంరాజు సుధాకర్ వర్మ చెప్పారు. వీరేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మోదుగల గురవయ్య, పార్టీ నాయకులు లక్కంరాజు నరేష్ వర్మ, ఆదినారాయణ రాజు, కందగట్ల సత్యం, నాగరాజు, మహేష్, చాగల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులు, నాయకులు వి వెంకటరమణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, రాయపాటి మహేశ్వరరావు ఉన్నారు.

చందన 'సిఎంఆర్'

బంపర్ డ్రా కారు విజేత విజయలక్ష్మి

ప్రజాశక్తి - నెల్లూరు డెస్క్

చందన సిఎంఆర్ దసరా దీపావళి రోనాల్డ్ కారు విజేతను ప్రకటించారు. నెల్లూరు బీవీనగర్ కు చెందిన జి విజయలక్ష్మి కూపన్ నెంబర్ 15249 ను విజేతగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి హాజరయ్యారు. ఐదో వీక్లీ డ్రా హీరో మోటార్ బైక్ విజేత ఎస్.కె మోహీద్ కు బైకు అందజేశారు గతవారం డైలీ వీక్లీ డ్రా విజేతలు 35 మందికి గ్రైండర్స్ , మిక్సీ ,ఇండక్షన్ స్టవ్, రైస్ కుక్కర్ , కడాయి సెట్లు అందజేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వాసులకు సీఎంఆర్, చందన లు అత్యంత తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలు బంగారు ఆభరణాలు అందజేయడమే కాకుండా పండుగల సందర్భంగా ఆకర్షణీయమైన ఖరీదైన బహుమతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యమ్రకంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సీఎంఆర్ అధినేత మోపూరు శ్రీనివాసరావు, రాజీ యాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య , శైలేష్, వాసు ఉన్నారు.



విజేతకు బహుమతి అందజేస్తున్న మంత్రి కాకాణి

మద్యం మత్తులో

తల్లిని చంపిన కొడుకు

ప్రజాశక్తి -పొదలకూరు

కన్నతల్లిని ఓ కొడుకు రోకలిబండతో కొట్టి హతమార్చిన ఉదంతం పొదల కూరు మండలం, అంకుపల్లిలో బుధవారం జరిగింది. అనారోగ్యంతో మంచంపై పడుకొని ఉన్న తల్లి అంకమ్మను (80) మద్యం మత్తులో ఉన్న కొడుకు ప్రసాద్ రోకలితో కొట్టి హత్య చేశాడు. రాపూరు సిఐ సంఘటన స్థలాన్ని సందర్శించారు. వద్దురాలి మతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కండలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

లిఖితకు బిఎంఆర్ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగవరపు సురేంద్ర - నిర్మల దంపతుల కుమార్తె నాట్య మయూరి లిఖిత అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా చెన్నయ్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొంది పునర్జన్మతో క్షేమంగా ఇంటికి వచ్చిన సందర్భంగా బుధవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు స్వయంగా వారి ఇంటికి వెళ్లి లిఖితను పరామర్శించారు. ఈ సందర్భంగా బిఎంఆర్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం లిఖిత ఆరోగ్యం బాగోలేక చెన్నయ్ అపోలో ఆస్పత్రిలో ఉందని తనకు తెలిసిన వెంటనే చెన్నయ్ అపోలో ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిపారు. అక్కడి వైద్యులతో లిఖిత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మంచి వైద్యం అందించాలని వైద్యులను కోరామని తెలిపారు. ప్రాణాలతో తిరిగి రాదనుకున్న పరిస్థితిలో లిఖితకు దాతలు అండగా సహాయసహకారాలు అందించడం గొప్ప విశేషమని తెలిపారు. ఆ క్లిష్ట పరిస్థితిలో తన సహాయసహకారాలు అందజేసినట్లు తెలిపారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ లిఖిత విషయం బీద మస్తాన్ రావు తెలుసుకున్న వెంటనే స్పందించి చెన్నయ్ అపోలో ఆస్పత్రికి వెళ్లి పరామర్శించడమే కాకుండా అక్కడి వైద్యులతో లిఖిత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, లక్ష రూపాయలు సహాయం అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే లిఖిత గురించి తెలిసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎఎంసి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, జి.ప్రసన్నాంజనేయులు, ఎమ్‌ఎస్‌ఎన్ ప్రసాద్ రావు, బిఎంఆర్ పి.ఎ. షేక్.ఖాదర్ భాషా తదితరులు పాల్గొని లిఖితను పరామర్శించారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎపియుడబ్ల్యుఎఫ్ మండల అధ్యక్షులు ఎల్ వి నారాయణ, ప్రధాన కార్యదర్శి వి వి సుబ్రహ్మణ్యం బుధవారం ఎంఇఒ షేక్ సాదుద్దీన్‌తో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్లను అప్‌డేట్ చేయాలని, మెడికల్ బిల్లులు, జీతాల బిల్లులను ఆలస్యం కాకుండా చూడాలన్నారు. పాఠశాలలో వివిధ సమస్యలు, యాప్‌ల భారం తగ్గించేందుకు కృషి చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి ఆర్.నాగార్జున, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ కరిముల్లా, డి.వెంకటేశ్వర్లు హజరత్, మనోహర్, చిన్నరామయ్య పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రణాళికను, ఉపకరణాలను తయారు చేసుకుని బోధన చేయాలని మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలీ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం సంజీవ రాజుపల్లి జిపి పల్లి హరిజనవాడ, బిజ్జంపల్లి మెయిన్, కోటయపల్లి, బోడబండ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలైన జి సి పల్లి, ఆర్లపడియ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ పాఠశాలల్లో విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలించారు. ప్రతిరోజ బోధనోపకరణాలను తయారు చేసుకుని బోధన చేయడం వల్ల విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాల నైపుణ్యాలు, సృజనాత్మక విలువలను వెలికితీయబడతాయని ఉపాధ్యాయులకు తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తూ భోజనానికి ముందు ప్రతి విద్యార్థి చేతులు శుభ్రంగా కడుక్కునే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని గమనించాలన్నారు. మధ్యాహ్న భోజనము తయారు చేసేటప్పుడు కందిపప్పు ఇతర వంట సామగ్రి విద్యార్థుల సంఖ్యను బట్టి తగిన మోతాదులో వేస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులు గమనించాలని తెలియజేశారు. రాగి జావా, చిక్కీలు కేటాయించిన దినాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

ప్రాజెక్టు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కోవూరు : భారత దేశ స్థాయిలో కల్లా అతి పెద్ద కామధేను ప్రాజెక్ట్‌గా ఉన్న చింతలదేవిని అభివృద్ధి చేసి ఆదర్శంగా చేయాలనేదే తమ లక్ష్యమని ఏ డిఎల్‌డిఎ చైర్మెన్ గొల్లపల్లి విజయకుమార్ అన్నారు. బుధవారం స్థానిక పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సభ్యులు సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్పీఎస్ ఆర్ నెల్లూరు జిల్లాలో అతి పెద్ద విస్టర్ణంలో కామధేనుప్రాజెక్ట్ చింతల దేవిలో ఏర్పాటు చేయడం జిల్లా వాసుల అదృష్టమన్నారు.2600ఎకరాలు కలిగిన విశాలామైన అందులో పశువులకు సరైన మేత, ఓ పక్క నీటి కొరతతో దాణాకు పశువులు ఇబ్బంది పడుతోందన్నారు. నోరు లేని మూగ జీవులు బాగోగోలు చూడాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. కార్యక్రమంలో జెడి, ఎడి, సభ్యులు, డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

'కాకర్ల' ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం ఎన్‌టిఆర్ సంజీవనీ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా 176వ రోజైన బుధవారం "సంజీవని ఆరోగ్యరథం ద్వారా మారంరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ కూడిన వైద్య సేవలందించారు. 121మంది గ్రామస్తులకు డాక్టర్లు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 93మంది కంటి చూపు సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 214మంది చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-కోవూరు : విద్యుత్ సేవలు సకాలంలో అందించడమే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ప్రధాన కర్తవ్యమని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతాజీనగర్‌లోని ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయ ప్రాంగణంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేదిక ప్రకారం ఏపిఈఆర్‌సి వారు నిర్దేశించిన ప్రకారం సేవలు నిర్ధరించడం మిన్నకుండక, అమలులో జాప్యం చేస్తే అటువంటి వాటిని నిశితంగా పరిశీలించి సంబంధిత విద్యుత్ వినియోగదారులకు సత్వరమే న్యాయం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు అయినా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయకపోవడం, విద్యుత్ సరఫరా నిలిపివేత కాలపరిమితి లేకపోవడం. విద్యుత్ ఓల్టేజిలో హెచ్చుతగ్గులు, విద్యుత్ వినియోగదారుల బిల్లుల్లో లోపాలు సరిదిద్దడం తదితర అంశాలపై ఈ ఫోరంకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఆయుధంలా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ చంద్ర మాట్లాడుతూ మొత్తం బుధవారం నిర్వహించిన వేదికకు ఆరు ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిని నిశితంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వేదిక ఛైర్మన్ వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి, సభ్యులు కె. రామ్మోహన్ రావు, జి. ఈశ్వరయ్య, డిఇలు సతీష్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిధిలోని ఐదు మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు 2.25 లక్షల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఎక్కడ కూడా రాజీపడకుండా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రేబాలలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్మోహన్ రెడ్డి మళ్లీ సిఎం కావాలని కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయో వాటిని జీర్ణించుకోలేక చంద్ర బ్యాచ్ పగటి వేషధారణ ధరించి గ్రామాల్లో సంచరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చంద్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, చెర్లో సతీష్ రెడ్డి, వీరం ప్రసాద్, యానాది రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కోవూరు : చదువు కొనే ప్రతి ఒక్కరికీ గ్రంథాలయం విజ్ఞానంతో పాటు ఒక సత్ప్రవర్తన కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దుతుందని వైదేహి ప్రభుత్వకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి పి లక్ష్మి అన్నారు. కోవూరులో స్థానిక డిగ్రీకళాశాల లైబ్రరీలో బుధవారం జరిగిన 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో హరి ప్రసాద్, ఎస్. ప్రభాకర్, అధ్యాపక, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

వైసిపి ప్రభుత్వం హయాంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్రిపాడు మండలం భీమవరం సచివాలయం పరిధిలోని పొంగూరుకండ్రిక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో ప్రతీగడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ది కరపత్రాలను అందజేశారు. గ్రామస్తుల తెలిపిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పేద ప్రజలకు అభివృద్ధికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో అనర్హులుగా ఉన్న వారిని సైతం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులను చేసి వారికి సంక్షేమ పథకాలను అందజేశారని పేర్కొన్నారు. ప్రధానంగా రైతు భరోసా అందజేయడంతో భూముల

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

విషయమై రైతులంతా తమ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే 30వేల నోషనల్ ఖాతాలు, 8వేల సాదా బైనామా కేసులు, 23వేల ఎకరాల చుక్కల భూముల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా రూ.20లక్షలు నిధులు మంజూరయ్యాయని, అదనంగా మరో రూ.20లక్షల నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. అంతేకాక అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామంలో అవసరమైన సిసిరోడ్లు, సైడ్ డ్రైయిన్లు లాంటి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని వివరించారు. డిసెంబర్ 9వ తేదీన నిర్వహించే వ్యవసాయ సమీక్షలో వ్యవసాయంలోని నిష్ణాతులైన వారిని పిలిపించి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేసే విధంగా చర్యలు తీసుకోనున్నామని వివరించారు. ఇలాంటి వ్యవసాయ సమీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వ్యవసాయ సమీక్షల ద్వారా వారు అందజేసిన సలహాలు, అభివృద్ధి గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 90శాతం రైతులు ఉన్నందున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో వికలాంగురాలైన కోటగిరి ఆదిలక్ష్మికి స్థానిక వైసిపి నాయకులు మేకపాటి వెంగయ్య రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ గుర్రం మాధవి, తిరుపాలు, చెన్న కృష్ణయ్య, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, నాయకులు మాదాల సుబ్బారావు, నాగేశ్వరరావు, మేకపాటి వెంకయ్య, కల్లూరి జనార్ధన్, సిహెచ్ రామకృష్ణారెడ్డి, సర్పంచులు హరిబాబు, రామ్మోహన్, ఉర్లగంటి శ్రీనివాసులురెడ్డి, బేరి రామ్మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించకపోతే

ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

ప్రజాశక్తి-కావలి రూరల్

జిల్లాలో రైతులకు సాగునీరు అందించకపోతే ఈ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని జిల్లా సిపిఐ కార్యదర్శి దామా అంకయ్య, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వీరు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో వర్షపాతం లేక రైతాంగం అల్లాడిపోతుందన్నారు. జిల్లా కలెక్టర్ హరినారాయణ్, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నీటిసంఘం సమావేశంలో పెన్నా డెల్టా ప్రాంతంలో 2లక్షల 20వేల ఎకరాలకు నీరు అందిస్తామని తీర్మానించడం శోచనీయమన్నారు. మిగతా ప్రాంతాలు, మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి ఆత్మకూరు కావలి, కందుకూరు పరిస్థితి ఏమిటి ప్రశ్నించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా డెల్టా ప్రాంతాలకే దగదర్తి, అల్లూరుకు నీరిస్తే సరిపోతుందని చెప్పడం సబబు కాదన్నారు. మరి కావలి నియోజకవర్గంలోనే బోగోలు, కావలి రూరల్ మండలాల రైతులకు ఎంఎల్ఎ ఏం సమాధానం చెబుతారో తెలపాలన్నారు. మిగతా ప్రాంతాల్లో కూడా వైసిపికి సంబంధించిన రైతాంగం కూడా ఉందన్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని అయినా రైతులకు నీరందించే దిశగా ఎంఎల్ఎలు,

మాట్లాడుతున్న నాయకులు

అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేయని పక్షంలో ఆయా ప్రాంతాల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రంలో వర్షం లేక రైతులు అల్లాడి పోతుంటే కరువు మండలాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేయడం దుర్మార్గమన్నారు. ఈ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదన్నారు. గత 14 నెలలుగా ఇరిగేషన్ కాలువలపై పని లస్కర్లకు వేతనాలు ఇవ్వకపోవడం కూడా దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించి సోమశిల జలాశయంలో ఉన్న నీటిని అన్ని ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో 20, 21వ తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్‌లో భారత కమ్యూనిస్టు పార్టీల తరపున రైతాంగం పక్షాన పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు కార్తీకమాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం కార్తీకమాస లక్షదీపోత్సవం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానంలో ఈ కార్తీక మాస లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. లక్ష దీపోత్సవం సందర్భంగా మొదటి రోజు డిసెంబర్ 1న ఉదయం గణపతి పూజ, శ్రీ వైద్యనాథ్ మహాశివ లింగ ప్రతిష్ట, మహన్యాసపూర్వక శత రుద్రాభిషేకం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ సౌభాగ్య భువనేశ్వరీపీఠం పరమహంస రామానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం, మహాశివుని విశేష భస్మాభిషేకం, విశేష హారతులు జరుగుతాయన్నారు. 2వ తేదీన ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి పంచ బిల్వార్చన, రుద్రహోమం, లక్ష్మీ కుబేర హోమం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థానాధీశులు, శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం, శ్రీ కృష్ణ భగవాన్ నవనీత సేవ ఉంటాయని వివరించారు. మూడో రోజు డిసెంబర్ 3న ఉదయం ఛండీయాగం, శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వ్రతం, మధ్యాహ్నం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ బుర్రా భాస్కర శర్మ ఆధ్వర్యంలో లక్షదీపోత్సం, శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులందరూ ఈ లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యవర్గసభ్యులు కంజర్ల భాస్కర్ శర్మ, ఆమంచర్ల వెంకట ప్రభాకర్‌రావు, గంధం సునీల్ కుమార్, ఆశం విజయ సారథి, వేద పండితులు గట్టుపల్లి పవన్‌కుమార్ శర్మ, మల్లిఖార్జున పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి -కావలి : కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావున ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను తెలపాలని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు.

టిడిపి-జనసేన నాయకుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద టిడిపి - జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న టిడిపి - జనసేన పార్టీల వారు ఒకరిని ఒకరు పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, ఇరు పార్టీల నేతలు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన నాయకులు, కష్టపడే యువత కలిసి ఉమ్మడిగా పనిచేసి ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు పాలన నుంచి ప్రజలకు ఉపసంహరణ కలిగించాలన్నారు. త్వరలో కమిటీ సమావేశాలు నిర్వహిస్తామని, ఇరుపార్టీల నాయకులు, నియోజక వర్గ ఇన్‌ఛార్జుల ఆదేశానుసారం ఒక ప్రక్రియ ప్రకారం పార్టీ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్‌లు మాట్లాడుతూ 24/7గంటలు నాయకులందరూ ఇరు పార్టీల వారికి అందు బాటులో ఉంటామని, ఎన్నికల వ్యవస్థ తీరు పూర్తిగా మారిపోవడంతో పార్టీ శ్రేణులు అప్రమత్తం గా ఉండాలని, అనుభవజ్ఞులైన నాయకులు,

కండువాలు కప్పుకుంటున్న అలహరి, మాలేపాటి నేతలు

కష్టపడే యువత కలిసి పని చేద్దామని పిలుపు నిచ్చారు. అన్నదమ్ముల వలె పనిచేసి నియోజక వర్గంలో టిడిపి - జనసేన పార్టీల జెండాను కలిపి ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "టిడిపి - జనసేన పార్టీల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. జనసేన నాయకులు పోబ్బా సాయి విఠల్, మన్నెపల్లి రిషికేష్, తోట శరన్‌కుమార్, ఆలా శ్రీనాథ్, చంటి, టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, గుండ్లపల్లి శివాజీ, మొగిలి కల్లయ్య, పొట్లూరు శ్రీనివాసులు, ఆత్మకూరి నాగరాజు, దావులూరు దేవకుమార్, మంచాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి విపిఆర్ ఆర్థికసాయం

ప్రజాశక్తి-నెల్లూరు

క్రీడాకారిణి జిల్లెల వెంకటహర్షిణి

వింజమూరుకు చెందిన యువ క్రీడాకారిణి జంప్ రోప్ విభాగంలో విశేష ప్రతిభ చూపుతున్న జిల్లెల వెంకట హర్షిణికి వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. వింజమూరుకు చెందిన వెంకట హర్షిణి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. సదరు బాలిక జంప్‌రోప్ క్రీడా విభాగంలో ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. అయితే డిసెంబరులో థాయిలాండ్ దేశంలో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు బాలిక తండ్రి శ్రీనివాసులు ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే. దాంతో బాలిక ప్రతిభను గుర్తించిన వైసిపి వింజమూరు నాయకులు గణపం బాలకృష్ణా రెడ్డి ఈ విషయాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. బాలిక ప్రతిభను తెలుసుకున్న ఆయన బాలికను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు లక్ష రూపాయలు తన సొంత నిధులు అందించి ఆదుకున్నారు. దాంతో బాలిక, ఆమె తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

'బిఫోర్ - ఆఫ్టర్'తో ఎంపిపి అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలం లోని గ్రామాల అభివృద్ధి కోసం ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి బిఫోర్ - ఆఫ్టర్ నినాదంతో అభివృద్ధి పనులను చేపడుతున్నారు. బుధవారం మండల పరిధిలోని వారం రోజులుగా ఎంపిపి మూలే పద్మజవినయ్ రెడ్డి తమ సొంత నిధులతో గ్రామాల మౌలిక వసతులు ప్రమాద రహితంగా ఉన్న ముళ్లచెట్లను తొలగింపు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఇప్పటికే మండలంలోని పలు పంచాయతీలు గ్రామాల్లో రోడ్లకు ఇరు వైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంతో గ్రామంలోని ప్రజలు, నాయకులు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కులగణన సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కులగణన సర్వేను బుధవారం జెడ్‌పి సిఇఒ చిరంజీవి, బిసి కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి ప్రారంభించారు. ప్రత్యేక అధికారులు శ్రీహరి, నాగేంద్ర సర్వేలో పాల్గొని పరిశీలించారు. జెడ్‌పి సిఇఒ చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాలలో కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే చేసిన నివేదికలు తెలియజేశారు. ఇందుకోసం సచివాలయం సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈడీ నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రత్యేక యాప్ ద్వారా ఈ కులగణన సర్వే చేసేలా సిబ్బందికి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ చేయించామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, ఆర్ఐ ఖాసీం, సచివాలయ అడ్మిన్, శ్రీలేఖ వెల్ఫేర్ కార్యదర్శి ప్రశాంతి, తదితరులున్నారు.

పలుచోట్ల 'ఎపికి జగనే ఎందుకు కావాలి..'

మాట్లాడుతున్న సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని అల్లంపాడు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ షేక్.మౌలాలి ఆధ్వర్యంలో నిర్వహించగా, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పేదలకు జగనన్న అందించే సంక్షేమపథకాలు లబ్ధిదారులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అందిన నగదు వివరాలను ఈఓపిఆర్డి మస్తాన్ ఖాన్ డిస్‌ప్లేలో చూపించి వివరించారు. రూ.13కోట్లను అల్లంపాడు సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లీం సోదరులకు రూ.23,176 కోట్లను అందించారన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, ఎంపిడిఒ నాగమణి, ఉప సర్పంచ్ వెంగల్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్ర నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది, సచివాలయం కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అత్యంత ప్రయోజనకరంగా ఉంటున్నాయని, మళ్లీ జగనే

మాట్లాడుతున్న జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య

ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 6, 10, 11 వార్డులలోని సచివాలయాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాల బోర్డులను మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ఆవిష్కరించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, నాయకులు వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ వార్డుల పరిధిలోని ప్రజలు తమకు అందుతున్న పథకాలపై ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రజలు తెలియజేస్తున్నారన్నారు. అనంతరం పలువురు మహిళా నాయకురాలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఆయనకు బ్రహ్మరథం పట్టడం ఖాయమని పేర్కొన్నారు. తాము కూడా జగన్మోహన్ రెడ్డి గెలుపునకు నిర్విరామంగా కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, నోటి వినయ్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు నోటి విజయ జ్యోతి, కొప్పోలు రమాదేవి, తుమ్మల త్రివేణి, మహబూబ్ బాషా, రాజశేఖర్, కొండ వెంకటేశ్వర్లు, చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

జగనన్న పథకాలతో పేదలకు భరోసా

ప్రజాశక్తి-వరికుంటపాడు : రాష్ట్రంలో కోట్లాదిమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, సిద్ధయ్య కో ఆప్షన్ సభ్యులు జిలాని పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయలో సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ అవసరం మళ్లీమళ్లీ ఉందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమం, అభివృద్ధి జగన్ పాలనలో జరగడంతో ప్రజలు వైసిపి పాలనే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, మండల కన్వీనర్ మండల తిరుపతినాయుడు, సర్పంచులు మేడిద నారాయణమ్మ, యర్రమల ప్రభాకర్ రెడ్డి, శాసనం నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను శుభ్రం చేసుకోవాలి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

బిసి హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా బిసి సంక్షేమ అధికారి వై.వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎబిసిడబ్ల్యూ చల్లా శ్రీదేవితో కలిసి కళాశాల బిసివిద్యార్థుల సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్ ఆవరణంలో విద్యార్థులతో ముచ్చటించారు. వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ప్రాంతంలోకి పందులు చొరబడకుండా, దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేయాలని మాట్లాడారు. విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.



నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న మనబడి నాడు-నేడు పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బోడబండ ఆర్లపడియ పాఠశాలను తనిఖీ చేసి నాడు - నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నాడు-నేడు పనులలో ప్రతి పనికి తీర్మానం చేసుకొని తీర్మాన రిజిస్టర్‌లో నమోదు చేయాలని, క్యాష్ బుక్, చెక్ ఇష్యూ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పనులలో నాణ్యత పాటిస్తూ నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పూర్తిచేసిన ప్రతి కాంక్రీట్ పనికి ప్లాస్టింగ్‌లకు పిల్లర్స్‌కు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాటర్‌తో క్యూరింగ్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. కార్యక్రమంలో బోడబండ పాఠశాల హెచ్ఎం ఖాదర్ బాషా, ఆర్లపడియా ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్డు

ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరు నగర పంచాయతీ పరిధిలో అల్లూరు నుంచి ఇసుకపల్లి వెళ్లే రోడ్డు మార్గం అధ్వానంగా తయారైంది. ఉద్దిపుకుంట సింగారెడ్డి దాన్ని బూదుగుంట ఎర్రగుంట మధ్య గుంతలు ఏర్పడి నీళ్లు నిలబడడంతో ద్విచక్ర వాహనచోదకులు నాన్న ఇక్కట్లు పడుతున్నారు. తారు రోడ్డు సైతం గుంతల మయమై అధ్వానంగా తయారైంది. పలుచోట్ల గుంతలు పడి రాళ్లు తేలి అధ్వానంగా ఉన్నాయి. మరికొన్నిచోట్ల తారు అంతా లేచిపోయి, మట్టి రోడ్డు కంటే హీనంగా తయారై ఉంది. దాంతో ఆయా ప్రాంతాల ప్రాంతాలకు వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు, ఆటో రిక్షా పెద్ద వాహనాలు చిక్కుకుపోవడంతో వాహనదారులకు ఈ రోడ్డు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు గుంతలకు మరమ్మతు చేయాలని గ్రామస్తులు, వాహన చోదకులు కోరుతున్నారు.

శ్మశాన స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఉదయగిరి

138 సంవత్సరాల పూర్వీకుల సమాధులున్న శ్మశానవాటికను కాపాడాలంటూ తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డికి ఎబిఎం సంఘస్థులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 1295/4లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం 2.62 ఎకరాల స్థలాన్ని ఎబిఎం సంఘస్థులకు శ్మశాన స్థలంగా కేటాయించిందని తెలిపారు. చనిపోయిన తమ పూర్వీకులను అక్కడే సమాధి చేశామంటూ వాపోయారు. ప్రస్తుతం హైవే నిర్మాణంలో 1.17 సెంట్ల స్థలంలో సమాధులను పెకలించి హైవే రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. దైవంలా భావించే

పూర్వీకుల జ్ఞాపకాలను లేకుండా చేయడం బాధాకరమని తహశీల్దార్‌కు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్ హైవే రోడ్డు నిర్వాహకులతో మాట్లాడి న్యాయం చేస్తామని సంఘ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో ఎబిఎం సంఘస్థులు ఆనందరావు, అశోక్,జాషువా, రవి, అబ్రహం, విజయ్, సంపత్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది..
బిటెక్ రవి అక్రమ అరెస్ట్ వైసీపీ కక్ష సాధింపు చర్య

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

జగన్‌కి ఓటమి భయం పట్టుకుందని, సొంత నియోజకవర్గం పులివెందులలో టిడిపి బలపడుతుండటం, తనపై ప్రజా వ్యతిరేకత పెరగడంతో జీర్ణించుకో లేకపోతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సొంత నియోజక వర్గం పులివెందులలో బిటెక్ రవి చురుగ్గా వ్యవహరిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేస్తుందన్నారు.అరెస్ట్ చేస్తున్నారో... కిడ్నాప్ చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి, వచ్చిందనీ పోలీసులో , కిడ్నాపర్లో తేల్చుకోలేని దుస్థితి రాష్ట్రం లో నడుస్తోందన్నారు.అరెస్ట్ చేశారా...కిడ్నాప్ చేశారా తెలీక బిటెక్ రవి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై ఎస్‌పి, డీఎస్పీ లకు ఫోన్ లు చేస్తే స్పందన కరువైందన్నారు.బిటెక్ రవి పై 10 నెలల కిందట నమోదైన బెయిలబుల్ కేసు నాన్ బెయిలబుల్ కేసుగా మారడం వెనుక ఎవరి ప్రోద్బలం ఉందో పోలీసులు బహిరంగ పర్చాలన్నారు.టిడిపి కార్యక్రమాలకు వెళ్లకుండా అడ్డుకోవడం, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం, వాటిని నాన్ బెయిలబుల్ కేసులుగా మార్చి అరెస్ట్ చేయడం పోలీసులకు సర్వ సాధారణం అయిపోయిందన్నారు.బిటెక్ రవి అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాననీ, ఆయన పై పోలీసులు నమోదు చేసిన నాన్ బెయిలబుల్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న బీద రవిచంద్ర

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గిరిజనుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా కషి చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఇళ్లు నిర్మించుకుంటున్న గిరిజన మహిళలకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మంత్రి ఆర్థిక సాయం అందించారు. ఒకొక్క ఇంటికి రూ.15 వేలు వంతున చెక్కులను, మ హిళలకు వంట గ్యా స్ కనెక్ష న్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సం క్షేమం కోసం, ముఖ్యంగా గిరిజన వర్గాల సం క్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ మేరకు ప్రభు త్వం అనేక సంక్షేమ పథకాల ను అమలు చేస్తోందని చెప్పారు. గిరిజనుల సంస్కతిలోనే క్రమశిక్షణ, నిజాయతీ ఇమిడి ఉన్నాయని తెలిపారు. అణగారిన గిరిజనుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభ గి రిజన సంక్షేమ కమిటీ పనిచే స్తుందని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సు ధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంక రయ్య గౌడ్, వైసీపీ జిల్లా అధి కార ప్రతినిధి తలమంచి సురేం ద్ర బాబు, ఎంపీపీ స్వర్ణలత, జెడ్పిటిసి శేషమ్మ, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, వివిధ శాఖల అధికారులు పా ల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న వైసిపి నాయకులు

సంక్షేమ పర్యాయ పదం జగనన్న

ప్రజాశక్తి-కందుకూరు

ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్న జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమానికి జగనన్న పర్యాయ పదం గా మారారని ప్రతి గడప గడపకు సంక్షేమం అర్హులైన వారికి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా అమలు చేస్తున్నారు అని అన్నారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించ జగనన్న పరిపాలనపై ప్రజా మద్దతు సేకరించుచున్నామని వైయస్సార్ సిపి అధ్యక్షుడు షేక్ రఫీ అన్నారు స్థానిక సచివాలయం కోటారెడ్డి నగర్-2 నందు జరిగిన సభకు మున్సిపాలిటీ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు ముందుగా వార్డు పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలను వెల్లడించే బోర్డు ను ఆవిష్కరించారు అనంతరం కోటారెడ్డి హాస్పిటల్ సెంటరు లో పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు క్లస్టర్ 1 నుంచి డోర్ టు డోర్ తిరిగి సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు వివరించారు ఈకార్యక్రమం బి సి సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పకద్దీన్ ఆలీ అహ్మద్, స్కందపురి జనార్దన స్వామి ఆలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, అడ్మిన్ సెక్రటరీ ఆర్.బాగ్యలక్ష్మి, సచివాలయం కన్వీనర్లు దేవిశెట్టి రాజేష్, దండేరమేష్, షేక్ రహీం, పార్టీ నాయకులు దండేశ్రీను, రేణమాల అయ్యన్న ,పవన్ కుమార్, గేరామనోహర్, ద్రోణాదుల చైతన్య, ఈశ్వరరావు, నగళ్ళ నారయ్య ,షేక్ హమీద్, మహబూబ్ బాషా, శివకష్ణ, డి.ఆదిలక్ష్మి, కామాక్షి, గహ సారథులు వాలంటీర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

పుస్తక పఠనం అలవరుచుకోవాలి

ప్రజాశక్తి-విడవలూరు : విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్క విద్యార్థి పుస్తక పఠనాన్ని ప్రతిఒక్కరూ అలవాటుగా మార్చుకునే విధంగా అలవర్చుకోవాలని విడవలూరు గ్రంథాలయ అధికారి నిరూప అన్నారు. బుధవారం గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు పుస్తక ప్రదర్శన నిర్వహించి విద్యార్థులతో పుస్తక పఠనం చేపించి పుస్తక పఠన ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సురేంద్ర మాదకద్రవ్యాలపై అవగాహన, సిపిఆర్, స్నేక్ బైట్ స్కార్పియన్ బైట్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎన్‌జిఒ శేఖర్ పిల్లలపుస్తక ప్రదర్శనలో పిల్లలు తమతమ క్లాసుల్లో వచ్చే పుస్తకాలే కాకుండా లైబ్రరీలో ఉండే పుస్తకాలు తిలకించడం వాటి గురించి విద్యార్థులతో చర్చించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల లైబ్రేరియన్ వాణి, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఓటు మీకే.. గెలిపించి తీరుతాం..
-ఏ ప్రాంతానికి వెళ్లినా విశేష స్పందన

ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

ఏ ఇంటికి వెళ్లినా.. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని.. ఓటు మీకే వేసి గెలిపించి తీరుతామంటున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు నగరం 50 డివిజన్ ,సంతపేట నాలుగు కాళ్ల మండపం, 3వ డివిజన్ జాఫర్ సాహెబ్ కాలువ కట్ట తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిల బుధవారం పర్యటించారు.నారాయణకి... డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు డివిజన్‌లో పర్యటిస్తూ...బాబు షఉరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ... వైసీపీ అరాచక పాలనను తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి, నగర నియోజ కవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ...సాధారణంగా మనం వెళ్లి ప్రజల్ని ఓట్లు వేయమని అభ్యర్థిస్తాం...కానీ ఈ సారి మేము ఎక్కడికి వెళ్లినా... మేము అడగక్కముందే...మీకు ఓట్లు వేసి గెలిపించుకుంటామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ సాగిస్తోన్న అరాచక పాలనపై ప్రజల్లో అవేరెన్స్ రావడం శుభపరిణామన్నారు. వీటన్నంటికి కారణంగా...మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని గుర్తు చేశారు. 2024లో టీడీపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...ఈ సారి రౌడీలకి వేటు వేయకూడదని ప్రజలు నిర్ణయం తీసుకునేశారని తెలిపారు. 2024లో అభివద్ధి ప్రధాన నారాయణ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా తెలుగుదేశం ప్రభుత్వానికి రోజు రోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,నగర అధ్యక్షుడు మామిడాల మధు ,50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు, నగర మహిళ అధ్యక్షురాలు రేవతి ..3వ అధ్యక్షుడు కోవి రమణయ్య,డివిజన్ ఇన్‌ఛార్జ్ కొమర విజయమ్మ పాల్గొన్నారు.

బొగ్గులోడు లారీ దగ్ధం

ప్రజాశక్తి-వరికుంటపాడు

బొగ్గు లోడుతో ఏలూరుకు వెళ్తున్న లారీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ఘటన బుధవారం మండలంలోని జడిదేవి వాగు సమీపంలో చోటుచేసుకుంది. ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు తెలిపిన వివరాల మేరకు.. దుత్తలూరు సమీపంలో కటారి వెంకటేశ్వర్లుకు చెందిన బొగ్గుబట్టీల నుండి ఓ లారీలో బొగ్గులోడు వేసి ఏలూరుకు తీసుకు వెళ్తుండగా పిల్లపేరువాగు సమీపం వద్దకు వచ్చేసరికి లోడు లారీ నుండి పొగ రావడంతో వాహనం వెనుక వస్తున్న వాహనదారులు లారీ డ్రైవర్‌కు మంటలు పొగలు వస్తున్నాయని తెలిపారు. డ్రైవర్ తిరుపతి రెడ్డి లారీని రోడ్డు పక్కకు ఆపి చూడగా మంటలు ఎగిసి పడుతున్నాయని, వెంటనే అగ్నిమాపక పోలీస్ శాఖకు సమాచారం అందించాడు. ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, వికెపాడు పోలీసులు, ఉదయగిరి, వింజమూరు అగ్నిమాపక సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం లేకపోయినా లారీ పూర్తిగా దగ్ధమైంది. కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

ఇందుకూరుపేటకు వైసిపి బైక్ యాత్ర

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

2024లో మళ్లీ వైసిపి ప్రభుత్వం రావాలని గత 7 నెలల నుంచి రాష్ట్రవ్యాప్తంగా బైక్ యాత్ర నిర్వహిస్తున్న పాస్టర్ అడవికొట్టు రాజు బుధవారం ఇందుకూరుపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైసిపి నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, కైలాసం శ్రీనివాసులు రెడ్డిని రాష్ట్ర బైక్ యాత్ర నిర్వహిస్తున్న వైసిపి వీరాభిమాని పాస్టర్ అడవికొట్టు రాజు కలిశారు. అనంతరం సీనియర్ వైసిపి నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి అడవి కొట్టు రాజుకు ఆర్థికసాయం అందించి దిగ్విజయంగా రాష్ట్ర బైక్ యాత్ర కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మే 14వ తేదీ నుంచి 175 నియోజకవర్గాలు పూర్తి చేసుకుని, 679 మండలాల యాత్ర మళ్లీ ప్రారంభించినట్లు, 33వ మండలంగా ఇందుకూరుపేటకు వచ్చినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి సిఎం అవుతారని, కోవూరు ఎంఎల్ఎగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గెలిచి తీరుతారని ఆశాభావం వ్యక్తపరిచారు. తమవంతు సహాయం అందించి ప్రోత్సహించిన గూడూరు ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపిపై అభిమానంతో 7నెలల నుంచి నిర్విరామంగా అన్ని నియోజకవర్గాలకు పూర్తి చేసుకుని మండలాల వారీగా బైక్ యాత్ర నిర్వహిస్తున్న రాజును అభినందించారు. ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా నిర్భయంగా అడగొచ్చు అని రాజుకు తెలిపారు.

పరిశీలిస్తున్న తహశీల్దార్

రీ-సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-సీతారామపురం

రీ సర్వేతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎం.వి.సుధాకర్ రావు తెలిపారు. బుధవారం మండలంలోని నేమల్లదిన్నే రెవెన్యూ పరిధిలో భూ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెవెన్యూ పరంగా సమస్యలు ఎదుర్కొం టున్న ప్రజలు భూ సమస్యలను పరిష్కరించు కోవచ్చని ఆయన సూచించారు. అనంతరం సింగారెడ్డిపల్లి, నెమల్లదిన్నే సచివాల యాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని బుధవారం ఆత్మకూరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు విచ్చేసి తిలకించారు. ఈ ప్రదర్శన వారాంతం వరకు నిర్వహించబడుతుందని ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం, పంచతంత్ర కథలు, చందమామ కథలు, నీతి కథలు, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు ఆధ్యాత్మిక గ్రంథాలు, సాంఘిక నవలలు, వ్యక్తిత్వ వికాస గ్రంథాలు, ఆరోగ్య సంబంధిత పుస్తకాలు, కంప్యూటర్ పుస్తకంలు, అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉంచారు. విద్యార్థులు తిలకించి సద్వినియోగం చేసుకోవాలని, లైబ్రరీ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రికార్డ్ అసిస్టెంట్ ఎల్.తనూజ, బిడిఎల్‌సి నిర్వాహకులు ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు వెస్ట్ ఎలిమెంటరీ స్కూల్ ఎం.గంగాధర్, లెక్చరర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులు ఉన్న దృశ్యం

భోజనం అందజేస్తున్న దాతలు

ఆదరణ కేంద్రంలో భోజనం పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కోవూరుపల్లి వాసులు చెరుకూరు ప్రసాద్ రావు వర్ధంతి సందర్భంగా బుధవారం అనాథలకు భోజనం స్వీట్ అందజేశారు. కార్యక్రమంలో ప్రసాద్ రావు సతీమణి లక్ష్మి ప్రసన్న, కుమారుడు సాయి చరణ్, తమ్ముడు చంద్రశేఖర్ ఆదరణకేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రప్రజలు సుభిక్షం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇందుకూరుపేట 2/1 సచివాలయ పరిధిలో వైసిపినేత భీమవరపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోపరేట్ బ్యాంక్ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి విచ్చేశారు. అనంతరం సచివాలయం ద్వారా ఇప్పటివరకు అందించిన జాబితా లిస్ట్ ప్రారంభించారు. 33 పథకాలు అమలు ఇప్పటివరకు సచివాలయం పరిధి ద్వారా వివిధ పథకాల ద్వారా మొత్తం ఖర్చుపెట్టిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లకు మెటీరియల్ సంచులను టోపీలను అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, కైలాసం శ్రీనివాసులు రెడ్డి, బివి రమణయ్య, లేబూరు వెంకురెడ్డి, ఇఒపిఆర్‌డి వసుంధర, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

జనసేన, టీడీపి నేతల భేటి
-2024లో గెలుపుపై సుదీర్ఘ చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

గూడూరు భాస్కర్‌రామిరెడ్డి నగర్‌లోని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డిని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2024లో టీడీపీ - జనసేన కలిసి పని ఎలా చేయాలి...వైసీపీ అరాచక పాలనకి ఎలా స్వస్తి పలకాలన్న దానిపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, పలువురు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి 'ముక్కు' మృతిపై సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరులోని కిమ్స్ ఆస్పత్రిలో వెంకటాచలం మాజీ ఎంపీపీ ముక్కు కోటేశ్వరరావు చికిత్స పొందుతూ మరణించారు. మరణం పై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భౌతికకాయానికి నివాళులర్పించి ఆయన కుమారుడు చంద్రశేఖర్‌ను విమర్శించారు.ఎంపీపీగా మండలం లోనూ, ప్రత్యేకంగా ఎగువ మిట్ట అభివద్ధిలోనూ కోటేశ్వరరావు పాత్ర ఎనలేనిదన్నారు.కోటేశ్వరరావు కుటుంబంతో తమకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందనీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కలువాయి

మండలంలోని వేరుబోట్ల పల్లి గ్రామ సచివాల యంలో వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జెడ్‌పిటిసి అనీల్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ పెంచల నరసారెడ్డి పచ్చి శనగ విత్తనాలను రైతులకు అందజేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్ మాట్లాడుతూ...ఎర్ర , తెల్ల శనగలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు తీసుకోవాలని చెప్పారు. వర్షాలు కురిసే దానిని బట్టి రైతులు విత్తనాలను భూమిలో చల్లుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట రమణమ్మ, సచివాలయం, వ్యవసాయ శాఖ సిబ్బంది నాగభూషణం, కిషోర్, చెంచయ్య పాల్గొన్నారు.

సచివాలయానికి తాళం

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు నగరపంచాయితీ పరిధిలోని 4 సచివాలయానికి అద్దె చెల్లించలేడం లేదని గృహ యజమాని తాళం వేసిన వైనం బుధవారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన చెన్నారెడ్డి కోటరెడ్డి ప్రయివేటు భవనాన్ని నెలకు రూ.7వేలకు అద్దె చెల్లించే విధంగా ఒప్పదం కుదుర్చుకున్నారు. ఇప్పటికే 9 నెలలుగా అద్దె, విద్యుత్ బిల్లు చెల్లించలేదని నగరపంచాయితీ కమిషనర్ దృష్టికి నాలుగు నెలలుగా తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో తాళం వేసినట్టు చెన్నారెడ్డి కోటరెడ్డి తెలిపారు.

ఆశ్రమాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చిన్నారుల ఆశ్రమం తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్ లోని భారత చిన్నారుల ఆశ్రమం (ఐసిహెచ్) ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిల్డ్రన్ వెల్ఫ ర్ కమిటీ (సిడబ్ల్యూసి) డిప్యూటీ ప్రొబేషన్ ఆఫీసర్ డి. సుబ్రహ్మణ్యం, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్. సుమలత, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి. వెంకట ద్వారకానాథ్, విఆర్‌ఓ టి. జనార్ధన్, కమిటీ సభ్యులు బి. శ్రీనివాసులు, సోషల్ వర్కర్ (ఐసిపిఎస్) పి. పావని కుమారి తదితర అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఆశ్రమంలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన వసతులు పరిశీలించారు. మెనూ గురించి ఆశ్రమంలోని చిన్నారులను అడిగి తెలుసుకొన్నారు. అలాగే ఆశ్రమానికి సంబంధించిన అన్ని రికార్డులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమం నిర్వాహకులు కుందవరం బాబి ఇమ్మానుయేల్, కీర్తన (కీర్తి) లకు సిడబ్ల్యూసి అధికారులు సూచనలు, సలహాలు ఇచ్చారు.

విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని పోకలవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ సహిత పోతురాజు నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు 16వ తేదీ(గురువారం) నుండి 20వ తరగతి వరకు జరుగుతాయని ఉత్సవ గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు వివిధ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని మండలం లోని ప్రతిఒక్కరూ అమ్మవారిని దర్శించుకోవాలని వారు కోరారు.

ప్రారంభిస్తున్న దృశ్యం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను బుధవారం సర్పంచ్ షేక్ బీబీజాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనోవికాసానికి, విజ్ఞానాభివృద్ధికి పుస్తకం సరైన నేస్తమన్నారు. ప్రతివిద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. అనంతరం గ్రంథభాండాగారి నిర్వహించుచున్న పోటీలు గురించి వివరించారు. గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని విజ్ఞానవంతులు కావాలని సూచించారు. కెజిబివి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మలత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలతో తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-సంగం

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం బిఎల్‌ఒలతో తహశీల్దార్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఓటరు నమోదు, సవరణలపై వారికి పలు సూచనలు చేశారు. జీరో డోర్ నెంబర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి 21 సంవత్సరాల వయస్సు ఉన్న యువతీ యువకులు నూతన ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు ఓటరు జాబితా పరిశీలించి సవరణలు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.